విషయము నంబరు:- 80

విషయము:- జగ్గరాజుపేట గ్రామము సర్వే నం.42లో సత్యసాయి పిండిమిల్లు ప్లాను ఆమోదము గురించి.

------

ఎజెండా నోటు:

------

సత్యసాయి పెండిమిల్లును జగ్గరాజు పేట గ్రామములోని సర్వే నం.42లో నిర్మించుటకుగాను కుమారి కె.సంధ్యగారి యొక్క ప్లానును ఉడా ఆమోదము కొరకు జనరల్ మేనేజరు, డి.ఐ.సి., వైజాగ్ వారు పంపి యున్నారు. ఆ ప్లాను పరిశీలించ బడినది. ధరఖాస్తుదారురాలు డవలప్‌మెంటు చార్జీలు నిమిత్తం రూ.600.50 పై చెల్లించి నారు. ఉడా రశీదు నం.20820/209 తే 18-9-87 దీ ఈ కార్యాలయపు లేఖ రి.క.నం.4231/86, జి3, తే 27-1-87 దీలో డవలప్‌మెంటు కాస్టు రూ.32,877.29 పై. పార్టీచే కట్టించమని తెలియ పరచడ మైనది.

జనరల్ మేనేజరు, జిల్లా పారిశ్రామిక విశాఖపట్నం -7 వారి లేఖ రి.క.నం.3593/86, తే 3-2-87 దీలో విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రోత్సాహించబడిన స్వయం ఉపాధి పథకాలలో ఈ ధరఖాస్తులు ఒకటైనందున మరియు ధరఖాస్తు పెట్టిన వారు స్త్రీ అయినందున మరియు ఆర్థిక సహాయమునకు వేరొక ఏర్పాటు ఇంకా ఏమిలేనందున, ఆమె స్వంత భూమిపై స్వంత పెట్టుబడితో ఒక షెడ్ నిర్మించుకొనదలచినదని చెప్పియున్నారు. మరియే ఇతర ఆర్థిక బాధ్యతలు తట్టుకొనుటకు స్తోమత లేనందున (అనగా రూ.32,877.29 పై) అందుకు ఆమె డవలప్‌మెంటు కాస్టును తీసి వేయమని కోరెను. కుమారి కె. సంధ్య గారి అభ్యర్థనను దృష్టిలో తీసుకొని ఉపాధ్యక్షులు వారు ఈ విషయమును పునరాలోచన చేసి విద్యావంతులైన నిరుద్యోగుల స్వయం ఉపాధి పథకము దృష్టిలో ఉంచుకొని రూ.32,877.20పై. లకు బదులు ప్లాటు రేటుగా రూ.5,000/- లు డవలప్‌మెంటు కాస్టును కట్టుటకు నిర్ణయించిరి. అందువలన గ్రామోదయ పథకము అన్నింటికి డవలప్‌మెంటు కాస్టు రూ.5,000/-లు చొప్పున వసూలు చేసినచో ఈ పథకములో చేరిన వారు ఆ పనిని మొదలు పెట్టుకొనుటకు అవకాశము కలదు. ఈ ప్లాటు రేటు నిర్ణయము మిగతా ధరఖాస్తుదార్లకు వర్తించవు.

సత్యసాయి పిండిమిల్లు కట్టుకొనుటకుగాను ప్లాను ఆమోదము కొరకును మరియు డవలప్‌మెంటు కాస్టుకు ప్లాటు రేటుగా రూ.5,000/-లు వసూలు చేయుటకును తగు నిర్ణయము కొరకు తే 8-7-87 దీన నగరాభివృద్ధి సంస్థ ముందుంచడ మైనది. ఇ.పి.'జడ్' ఏరియా క్రింద లేకుండా మరియు రూల్సు ప్రకారముగా ఉన్నచో పర్మిషన్ ఇచ్చుటకుగాను ఉపాధ్యక్షులువారిని నియామకము చేయుచూ నగరాభివృద్ధి సంస్థ తీర్మానించడ మైనది.

ఉపాధ్యక్షులువారు, చీఫ్ టౌను ప్లానరు మరియు ప్రాజెక్టు డైరక్టరుగారితో కలిసి తే 12-8-87దీన ఆ స్థలమును పరిశీలించడ మైనది. ఆ స్థలమును ఇ.పి.జడ్.గా (పరిశ్రమ భూమి ఉపయోగము) పెంచుటకు సూచించబడినప్పటికి అనకాపల్లి, విశాఖపట్నం రైల్వే లైనుకి దక్షిణవైపున విడిగా నున్నది. మరియు ఉత్తరము వైపునున్న ఇ.పి.జడ్. ప్రధాన భాగమునకు

(తిరిగి చూడుము)

:: 2 ::

విడిగా నున్నది. ప్రత్యేక మైన అనుమతి తో తప్ప సాధారణ ట్రాఫిక్ అనుమతించకుండా ఆ ఇ.పి.జడ్. పూర్తి రక్షణ కల్గి యుండవలసి యున్నది. ఈ ఏరియా బదులా స్థలముగా కావలసి యున్నది. ఇందువలన ఇ.పి.జడ్.లో ఉన్నా రైల్వే లైను యొక్క దక్షిణ వైపులో రో స్థలమును కలుపుట వీలు పడుట లేదు. ఇందువల్లనముగా దక్షిణ వైపునున్న ఈ స్థలమును, నరవ డ్రాఫ్టు జడ్. డి.పి.లో సూచించిన పరిశ్రమల భూమి ఉపయోగమునుంచి మినహాయించ వలసి యున్నది. ఆ స్థలము ప్రస్తుతము అభివృద్ధిలో లేదు. మరియు నివాస స్థలములు ఆ పిండి మిల్లుకి దగ్గరలో లేవు.

డవలప్మెంటు కాసు నిమిత్తం ప్లాటు రేటుగా రూ.5,000/-లు ను కట్టుటకు పిండి మిల్లుకు నిర్ణయిస్తూ, మరియు 10.5 హెచ్.పి. పిండిమిల్లుకి అనుమతి నిస్తూ, పై సూచినను ఆమోదించమని కమిటీవారిని కోరడమైనది.

- - - - -

**SUBJECT NO.80**

Resolved to approve plans for construction of M/S. Satya Sai Flour Mill in S.No.42 of Jaggarajupeta (v) and also resolved to exempt payment of development ~~charges~~ cost in view of the decision that has already been taken vide Resolution No. 67 dt. 8.7.87.

[signature] 26/8/87
CHAIRMAN.

జగ్గరాజుపేట గ్రామమునందు సర్వే నెంబరు 42 లో
శ్రీ మోహనరావు పత్రకములు క్రింద సర్వశ్రీ సత్యసాయి పిండి మర
నిర్మాణము నకు పెట్టుకున్న పత్రకము నను ఆమోదించడమైనది.
మరియు తేది. 8.7.1987 సమావేశమున తీర్మానము నెంబరు 67
ప్రకారము ఇదివరకే సుంకమును మినహాయింపును
తీర్మానించడమైనది.
[signature]
26/8/87.